# ఉరి వేసుకొని చనిపోయిన మహిళ



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సుభాష్ నగర్ లో నివాసం ఉంటున్న దేవి వయసు 25 అనే మహిళకు 2017లో కోదండరాం అనే వ్యక్తితో వివాహం జరిగింది. వారికి రెండు సార్లు పిల్లలు పుట్టి, పుట్టిన నెలకే చనిపోతూ ఉండడంతో వారు మనస్థాపానికి లోనయ్యారు. దేవి భర్త తాగుడుకు బానిస అయ్యాడు, ఆ బాధతో ఆమె జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయం చూసి తేదీ 09.02.2025 నాడు రాత్రి 1:00 సమయంలో వారు నివాసం ఉంటున్న పెంట్ హౌస్ రేకుల రూమ్ లో గల బెడ్ రూమ్ పై కప్పుకు గల ఐరన్ రాడ్డుకు చున్నీతో రాత్రి ఊరు వేసుకొని చనిపోయింది.

# విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ యాత్రను విజయవంతం చేయండి:జిన్నా నాగరాజు



**తూప్రాన్, మసాయిపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తెలంగాణలోని విద్యుత్ శాఖలో ఉన్న 20000 వేల మందిని అందర్నీ కూడా కన్వర్షన్ చేయాలని ఈనెల 3వ తేదీ నుండి స్టేట్ టీవీఏసి జేఏసీ ఆధ్వర్యంలో కన్వర్షన్ యాత్ర ఉమ్మడి జిల్లాల మీదుగా ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా కి కూడా ఈనెల 11న కన్వర్షన్ యాత్ర సభా సమావేశం జరుగుతుందని కావున ఉమ్మడి మెదక్,సిద్ధిపేట, సంగరెడ్డి,జిల్లాలోని ఆర్టిజన్ కార్మికులు కూడా పెద్ద ఎత్తున వచ్చి ఈ యొక్క సభలో పాల్గొనవలసిందిగా మెదక్ టీవీఏసి జేఏసీ సోషల్ మీడియా కన్వినర్ జిన్న నాగరాజు కోరారు.

# కరాటే పోటీలలో గీతా స్కూల్ విద్యార్థుల సత్తా



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. హైదరాబాద్ లోని సరూర్ నగర్ లో నిర్వహించిన నాలుగవ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు 3వ తరగతి సహస్ర బంగారు పథకం సాధించగా,6వ తరగతి విద్యార్థి శ్రీహర్ష,9వ తరగతి విద్యార్థి ఆనంద్ లు సిల్వర్ మెడల్ లు సాధించినట్లు మాస్టర్ నర్సింగ్ రావు తెలిపారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

# సాగునీటి కోసం రైతుల ఆందోళన

**సూర్యాపేట,ఫిబ్రవరి10:** ఎస్సారెస్పీ కాల్వ ద్వారా సాగునీటిని అందించాలని ఆందోళనకు దిగారు రైతులు. కాలువ ద్వారా సరిపడా సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. డిమాండ్ కు సరిపడ సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలని.. రైతులు సూర్యాపేట జిల్లా ఇరిగేషన్ సీఈ కార్యాలయాన్ని ముట్టడించారు. మోతే, చివ్వెంల, నడిగూడెం.. మండలాలకు చెందిన రైతులు భారీ ఎత్తున తరలిరావడంతో సీఈ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది.. యాసంగి పంటకు సాగునీరు ఇవ్వలేమని ఎడ్యుకేషన్ అధికారులు ముందే చెప్పి ఉంటే పంట సాగు చేసే వాళ్ళము కాదని రైతులు వాపోయారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యాన్ని రైతులు ఎండగట్టారు. ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్షల రూపాయలు రైతులు నష్టపోయారని రైతులు మండిపడుతున్నారు.

# జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు

## సీఎం రేవంత్‌కు మందకృష్ణ లేఖ

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయన్నారు. లోపాల వల్ల కొన్ని కులాల హక్కులు ప్రమాదంలో పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నివేదికపై చర్చించి సూచనలు ఇచ్చేందుకు సీఎంను కలవాలనుకుంటున్నట్లు లేఖలో తెలిపారు. సాధ్యమైనంత త్వరలో సీఎం విలువైన సమయాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# బండ్లగూడ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

## ఫిర్యాదులతో స్పందించి హైడ్రా చర్యలు

**రంగారెడ్డి,ఫిబ్రవరి10:**రంగారెడ్డిలోని బండ్లగూడలో మునిసిపల్ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. ఫుట్ పాత్‌పై వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పాదచారులు నడిచే ఫుట్ పాత్ ను ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేశారు వ్యాపారస్తులు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ అదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ మునిసిపల్ అధికారులు రంగంలోకి దిగారు. గత కొన్ని సంవత్సరాలుగా ఫుట్ పాత్ కబ్జా చేసి వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి రావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై అడ్డంగా వాహనాలు నిలపడంతో తరుచూ భారీ గా ట్రాఫిక్ జామ్ అయ్యేది. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో పాదచారుల పైకి వాహనాలు దూసుకొని వెళ్లిన ఘటనలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదం లో పలువురు మృతి చెందిన ఘటనలూ ఉన్నాయి. దీని పై సీరియస్ అయిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. అక్రమంగా వెలసిన నిర్మాణాలను జేసీబీ సహాయంతో కూల్చివేతలు చేపట్టారు.

# మహిళా సంఘాల సభ్యులకు ఆరోగ్య సూత్రాలపై వివరించాలి డి ఆర్ డి ఓ జ్యోతి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** సంగారెడ్డి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు 10 ఆరోగ్య సూత్రాలు తెలపాలని డిఆర్డిఓ జ్యోతి తెలిపారు. సంగారెడ్డిలో ఆరోగ్య సూత్రాలపై అవగాహన సమావేశం సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అవగాహన కల్పించేందుకు శిక్షణా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా సంఘం సభ్యులకు ముఖ్యమైన ఆరోగ్య సూచనలు ఏర్పాట్లను పూర్తిచేయాలని అలాంటి ఆరోగ్య సూత్రాలు పల్లెల్లోనూ పట్టణాల్లోలు అందరికీ వివరించి ఇలాంటి మార్పు రావాలి అనేది మహిళా సంఘాల సభ్యులు తెలియజేయాలని ఆమె సూచించారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండేందుకు మహిళా సంఘం సభ్యులు ఈ వాడకు అవార్డు నుంచి స్థలాన్ని మాత్రలు వేసుకోవాలి ఫలానా రోగం కానీ చూపించి వారికి వివరించి ఆరోగ్య సమస్యలపై వివరించాలని తెలిపారు. ఇలాంటి అప్పుడు సంఘం సభ్యులు అందరూ ఒకటే కుటుంబంలో ఉండి అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు. వస్తేనే ఉండదు మధ్యలో ఆగాలి సమావేశం లో అదనపు డిఆర్‌ఓలు జంగారెడ్డి, బాల్ రెడ్డి. డిపిఓ లు మల్లేష్ జయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు సర్వేలతో రోడ్డు మాయం చేసిన రెవిన్యూ అధికారులు

## ముప్పిరెడ్డిపల్లి రైతుల ఆందోళన....





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** పరిశ్రమల ఏర్పాటుకోసం గత ప్రభుత్వం కొండాపూర్ పారిశ్రామిక వాడ ఏర్పాటు రైతుల నుండి భూములు తీసుకుని పరిశ్రమల శాఖ కు అందించింది ఇంతవరకు బాగానే పరిశ్రమల ఏర్పాటుకు స్థానిక రెవెన్యూ అధికారులు ఇస్తారీతిలో సర్వే చేసి భూములు అప్పగించారు. భూముల కేటాయింపు లో కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతం కు అనుకుని ఉన్న ముప్పిరెడ్డిపల్లి రైతులు వ్యవసాయ భూములు అనుకుని ఉండగా రైతుల పొలాలకు వెళ్లే నక్ష దారి రోడ్డు ఎన్నో ఏళ్లుగా ఉండగా పరిశ్రమల ఏర్పాటు కోసం అధికారులు చేసిన అసంబద్ధ సర్వే వల్ల తాము వాడుకుంటున్న దారి పరిశ్రమలకు కేటాయించిన స్థలలోకి వెళ్ళిపోయింది అని తెలియడం తో ముప్పిరెడ్డిపల్లి గ్రామ రైతులు అధికారుల తీరు పై బగ్గుమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ దారి ని తమకు కేటాయించి మిగతా భూములు ఏమైనా చేస్కోండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేకుంటే తమ రైతుల నుండి సేకరించిన భూములను తిరిగిచ్చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పై ఉన్నతధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు. అధికారులను వివరణ కోరగా గ్రామానికి చెందిన సమస్యలు రైతులు ప్రజలు పడే ఇబ్బందుల గురించి టీఎస్ఐఐసి అధికారులకు వివరణ ఇచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలని సూచించారు అంతవరకు ఎటువంటి పనులు చేయమని కేటాయించిన పరిశ్రమ అధికారి రైతులకు హామీ ఇవ్వడం తో సద్దుమణి గారు ఇదే తరహాలో ఇంతకుముందు కూడా ఒక పరిశ్రమ తరలింపు గత కొన్ని సంవత్సరాలుగా సమస్తంగా ఉన్న నాక్ష రోడ్డు ఇప్పుడు టి ఎస్ ఎస్ సి కి పరిశ్రమలకి హనుమత్ ఇవ్వడంతో వెనకాల ఉన్న రైతులు 40 ఎకరాల సాగు భూమి మరియు గ్రామానికి చెందిన చెరువు ఉండడంతో కొన్ని కార్యక్రమాలు అక్కడ చేయాల్సి ఉంది ఇప్పుడు రోడ్డు మూసేయడంతో అక్కడికి వెళ్లడానికి రైతులకి దారి లేకుండా పోతుంది దీనిపై తక్షణమే టిఐఎస్ఎస్సి అధికారులు మెదక్ జిల్లా కలెక్టర్ అలాగే టిఐఎస్ఎస్సి అధికారులు స్పందించి న్యాయం చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో గవర్నమెంట్ కి కొండాపూర్ ఇండస్ట్రీకి పట్టాభిమేనా ఎనిమిది గంటల జాగలు ఇచ్చిన రైతులు అక్కడికి వెళ్లే తవ్వని తవ్వి నిరసన తెలుతామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ విషయమై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

# తూతూ మంత్రంగా కాంగ్రెస్ సర్వే

**తూతూ మంత్రంగా కాంగ్రెస్ సర్వే.**
**21లక్షల బీసీ జనాభాను తగ్గించారు.**
**బీసీ జనాభాను తగ్గిస్తూ కాంగ్రెస్ కాకి లెక్కలు.**
**ఓసీల రాజ్యం కోసం బీసీలను తగ్గిస్తే బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది.**
**కాంగ్రెస్ పాలనలోనే డంపింగ్ యాడ్ కు అనుమతులు.**



**నర్సాపూర్,వాస్తవ తెలంగాణ// :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకోవడం కోసమే, కామారెడ్డి బహిరంగ సభలో బిసి డిక్లరేషన్ ప్రకటించి, అధికారంలోకి వచ్చాక, 51 శాతం ఉన్న బీసీలను 46 శాతానికి తగ్గించి, బీసీలకు చాలా అన్యాయం చేస్తుందని, బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ పురపాలక సంఘం మాజీ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్, శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, తూతూ మంత్రంగా కులాల సర్వే నిర్వహించి, ఓసి జనాభా శాతం పెరిగినట్టుగా, బీసీ జనాభా 51 నుండి 46 శాతానికి తగ్గినట్టుగా, 21 లక్షల బీసీ జనాభాను తగ్గించి,అసెంబ్లీలో కాకి లెక్కలు చెప్పడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలలో కూడా బీసీ నాయకులు ఉన్నారని, ఈ కాంగ్రెస్ కాకి లెక్కలతో తెలంగాణ లోని బిసి బిడ్డలకు, రాజకీయంగా ఉద్యోగ పరంగా ఆర్థికపరంగా ఎంతో అన్యాయం జరగనున్నదని, ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచించి ఇంటింటి సర్వే చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని అన్నారు. నర్సాపూర్ గుమ్మడిదల, అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ స్థలానికి, గత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అనుమతులు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిందలు వేయడం మంచిది కాదని అన్నారు. పచ్చని అటవీ ప్రాంతంలో హైదరాబాద్ చెత్తను డంపు చేస్తే, నర్సాపూర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాలు వాతావరణ కలుషితమై అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న నర్సాపూర్ అటవీ ప్రాంతం పర్యాటక కేంద్రంగా ఒకవైపు అభివృద్ధి చెందుతుంటే, ప్రభుత్వం మాత్రం పచ్చని అడవిని కలుషితం చేసేలా డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని చూస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే, అఖిలపక్ష పార్టీలతో కలిసి బిఆర్ఎస్ ప్రజా పోరాటం చేస్తుందని, బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, శివకుమార్, రమణ గౌడ్, సర్పంచులు రవి, వెంకటేష్ తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో సాయి చిల్డ్రన్ హాస్పిటల్ : ప్రారంభించిన తుంకుంట నర్సారెడ్డి






**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న తూప్రాన్ పట్టణానికి చెందిన ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు తూప్రాన్ కు చెందిన నర్సింలు గుప్త కుమారుడు సాయి వెంకటేష్ శ్రీ సాయి చిల్డ్రన్ హాస్పిటల్ ను సోమవారం రోజున గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి,ఆర్య వైశ్య జాతీయ పెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, తో కలిసి హాస్పిటల్ ను ప్రారంబించారు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లు తూప్రాన్ నర్సాపూర్ చౌరస్తాలో శ్రీ సాయి చిల్డ్రన్స్ హాస్పిటల్ ను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడతు అన్ని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ సాయి వెంకటేష్ మాట్లాడుతూ పుట్టిన పసిపాప నుండి చిన్న పిల్లల వరకు అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్య సేవలు చేయడానికి అందరికి అందుబాటులో ఉండే విదంగా తీసుకొచ్చమని తెలిపారు ఒపీ అమర్జెన్సి కేర్ పసిపిల్లలకు ఫోటోతెరపి ఆక్సిజన్ ఐసీయూ పిల్లల ఐసియు ఎమర్జెన్సీ ల్యాబ్ మెడికల్ సర్వీస్ లతోపాటు 15 బెడ్స్ సౌకర్యం ఉంటుందని తెలిపారు త్వరలో సూది లేకుండా టీకా వేయడం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు చాతినిపుణులు డాక్టర్ కరుణాకర్ సైకయాట్రిస్ట్ డాక్టర్ మనిషా వైద్య సేవలు అందిస్తారని తెలిపారు చిన్న పిల్లలకి అన్ని విధాలా వైద్యం అందించాలని డాక్టర్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర కోశాధికారి మాజీ కౌన్సిలర్ నారాయణ గుప్త, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, నరేష్ గుప్త, శ్రీధర్, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్త,టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు టిడిపి పార్లమెంట్ కమిటీ సభ్యులు ఉప్పల అశోక్ గుప్త, టిడిపి కన్వీనర్ ఇల్లెందుల రమేష్ బి ఆర్ ఎస్ గజ్వేల్ తాలూకా ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ గుప్త,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,మామిండ్ల కృష్ణ, శ్రీశైలం గౌడ్ మండల ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు అప్సర్, నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

